




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

ఆదివారం 18, మే, 2025




- పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసారు.
- అడ్డగోలుగా మాట్లాడే వారికి అభివృద్ధి తోనే సమాధానం చెబుతాం
- ప్రాజెక్టుల నుంచి సాగునీటి కాలువలకు భూ సేకరణ చేస్తాం.
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- కొత్తగూడెంలో పలు విద్యుత్ సబ్ స్టేషన్‌ల శంకుస్థాపన
- జిల్లా సమగ్ర అభివృద్ధికి అన్ని రకాల రవాణా వ్యవస్థలు అవసరం..
- నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...
- గిరిజన జిల్లాను అభివృద్ధిలో నవ కాంతులతో ముందుకు తీసుకువెళ్తాం..
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.

## తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని

# అందుకునే శక్తి ఏ రాష్ట్రానికి లేదు



భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,సూర్య (మేజర్ న్యూస్)- తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఈ దేశంలో ఏ రాష్ట్రానికి లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన కొత్తగూడెం జిల్లాలో పలు విద్యుత్ సబ్‌స్టేషన్లకు, పాల్వంచలో హై లెవెల్ బ్రిడ్జి పండ్లకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో సాఫ్ట్వేర్, ఫార్మా, విద్యుత్తు, హెల్త్, హౌసింగ్ వంటి పరిశ్రమలతో పాటు సంక్షేమ పథకాలతో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందుతుందన్నారు. పదేళ్లు ప్రజల సొమ్ము దుబారా చేసి ఇంట్లో పడుకున్న వారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ఎదుగుదలను చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నారని, వారందరికీ అభివృద్ధి తోనే సమాధానం చెబుతామని డిప్యూటీ సీఎం అన్నారు. గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా, అడవి నీ కాపాడుకునేందుకు ఇందిరా సౌర గిరి జల వికాసం పథకాన్ని తీసుకువస్తున్నామని తెలిపారు.

2లో



- ఉన్న వనరులను ఉపయోగించుకొని విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి ఇతరులకు తోడ్పాటు అందించాలి
- పోటీ వ్యవస్థకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో పని చేయాలి
- శ్రీ మిత్ర, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి ఫలితాలలో ప్రతిభ కనబర్చిన ప్రభుత్వ విద్యార్థులకు ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్ లు, దివ్యాంగులకు వీల్ చైర్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

## విద్యతోనే సమాజంలో అసమానతలను

# తగ్గించే అవకాశం

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం, మే -17: చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచి పోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్ప స్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థులకు శ్రీ మిత్ర ఫౌండేషన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మూడు లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు మన భవిష్యత్తు పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అన్ని అవకాశాల్లో ముందంజలో ఉండాలని, ఇలాంటి ప్రోత్సాహకాలు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు.

2లో

# జిల్లా అభివృద్ధికి సహకరించాలి



- సీతారామ ప్రాజెక్టు నీరు ప్రతీ ఎకరాకు అందివ్వాలి
- రవాణా మెరుగుపడితే మరింత మేలు
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, సూర్య (మేజర్ న్యూస్) - భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన, హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధి పదంలో నిలిపేందుకుగాను ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. 3వ పేజీలో...

## ఉత్సాహంగా సాగిన

# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్..

- రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నగర పార్టీ అధ్యక్షుడు జావిద్



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్ : అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు శనివారం ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో 44, 45, 49, 50 డివిజన్ల లో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. కార్యక్రమం నిర్వహించారు. 44 లో ప్రారంభమై 50లో ముగిసింది. ఈ సందర్భంగా 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు జావిద్ మాట్లాడారు.

3లో

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిని అందుకునే శక్తి ఏ రాష్ట్రానికి లేదు





మొదటి పేజీ తరువాయి

గోదావరి పరివాహక ప్రాంతంలో ఆదిలాబాద్ నుంచి భద్రాచలం వరకు అలాగే కృష్ణ పరివాహక ప్రాంతంలోని గిరిజనులకు ప్రతి మూడు నెలలు, ఆరు నెలలకు ఆదాయం వచ్చేలా ఇందిరా గిరి జిల్లా వికాసం పథకాన్ని రూపొందించామన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ఈ పథకాన్ని ప్రారంభించబోతున్నాం గిరిజనులపై ఒక్క రూపాయి భారం పడకుండా రూ 12,500 కోట్లు ఖర్చు చేయబోతున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. 2023 -24లో రాష్ట్రంలో 15వేల మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండగా గత పాలకులు అది కూడా సక్రమంగా చేయలేకపోయారని అన్నారు. రాష్ట్రంలో ప్రజల జీవన ప్రమాణాలు పెరిగి ఈ మార్చిలో 17,162 మెగావాట్ల పిక్ డిమాండ్ వచ్చినప్పటికీ చిన్న అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేశామని డిప్యూటీ సీఎం వివరించారు. సీతారామ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యత ప్రాజెక్టుగా ముందుకు తీసుకుపోతున్నామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఏ ప్రాజెక్టు నుంచి ఒక్క ఎకరాకు సాగునీరు ఇవ్వలేదని, లక్ష కోట్లు ఖర్చు చేసిన కాలేశ్వరం నుంచి కూడా ఒక ఎకరం సాగునీరు అందలేదన్నారు. డిండి, ఎస్ ఎల్ బి సి ప్రాజెక్టులను గుర్తించి ప్రాధాన్యత అక్రమంలో పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. కేంద్ర నుంచి రాష్ట్రానికి రావలసిన నిధులు, అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు ఢిల్లీలో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ సమగ్ర ప్రణాళికలతో ముందుకు పోతుందన్నారు. రాష్ట్రంలోని అనేక జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామని, రీజినల్ రింగ్ రోడ్డుకు ఔటర్ రింగ్ రోడ్డుకు మధ్య ఫార్మా, అగ్రికల్చర్, హౌసింగ్ వంటి పలు రకాల క్లస్టర్లను నిర్మించబోతున్నట్టు తెలిపారు. రాష్ట్రానికి సి పోర్టు లేదు రోడ్డు మార్గం ద్వారానే రవాణా జరుగుతుందని, రాష్ట్రంలో గోదావరి నదిపై రవాణాకు ఉన్న అవకాశాలనుపై అధ్యయనం చేయిస్తామని, అవకాశం ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు క్యాబినెట్ సృష్టికి ఈ విషయాన్ని తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అన్ని వర్గాల పిల్లలకు ఉచితంగా ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని, మొదటి దశలోనే 104 నియోజకవర్గాల్లో ఈ పాఠశాలల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసి టెండర్ల ప్రక్రియ ప్రారంభించాం అన్నారు. ఒక్కో పాఠశాలకు రూ 200 కోట్లు ఖర్చు చేస్తున్నామని సుమారు 25 ఎకరాల విస్తీర్ణంలో ఆధునిక పద్ధతుల్లో ఈ పాఠశాలల నిర్మాణం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమగ్ర అభివృద్ధికి రోడ్డు, రైల్వే, ఎయిర్, జల రవాణా వ్యవస్థలు అవసరమన్నారు. గిరిజన ప్రాంతం మరియు దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామాలయం అభివృద్ధికి రామాలయం చుట్టూ జాతీయ రహదారులను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం నుండి కౌతాలంపూర్, కొత్తగూడెం నుండి హైదరాబాద్ వయా ఇల్లందు రహదారుల నిర్మాణం జరుగుతుందని అలాగే పోలవరం, సమ్మక్క సారక్క, అన్నారం, సుందెల్ల మరియు కాలేశ్వరం రిజర్వాయర్లు పూర్తి అయినవి కాబట్టి నావిగేషన్ అధ్యాయనం చేపట్టి జల రవాణా కు ప్రణాళికలు చేపట్టాలని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు ని కోరారు. జిల్లాలో ఎయిర్పోర్ట్ కోసం గతంలో సూచించిన స్థలం ఎయిర్పోర్ట్ ఆఫ్ ఇండియా కొన్ని కారణాల వలన అనుమతులు లభించలేదని, ఎయిర్పోర్ట్ నిర్మాణం కొరకు త్వరలోనే మళ్లీ అధ్యయనం చేపడతామని తెలిపారు. గిరిజన జిల్లా అయినటువంటి జిల్లాలో నల్ల బంగారంతో రాష్ట్రానికే వెలుగులు జిమ్మిన జిల్లా లో అభివృద్ధి ఆగకుండా మారిన సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ప్రజలకి ఏది అవసరమో వాటిని అందించడంలో ప్రభుత్వం ముందు ఉంటుందని మంత్రి తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ సంబంధించి అన్ని నియోజకవర్గాల్లో శాసనసభ్యులు తమ పరిధిలో కెనాల్ నిర్మాణానికి భూమి సేకరణకు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్థికపరమైన కష్టాలు ఉన్నప్పటికీ భవిష్యత్తులో ఆదాయాన్ని పెంచుకొని ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ఉండే విధంగా అభివృద్ధి చేస్తూ ఈ గిరిజన జిల్లాను నవ కాంతులతో మెరిసే విధంగా అభివృద్ధిలో ముందుకు తీసుకువెళ్లడమే మా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని రైతులు, రైతు కూలీలు, కార్మికులు మరియు ఉద్యోగులు వారి అభివృద్ధికి మా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. భవిష్యత్తులో విద్యుత్కు ఎటువంటి లోటు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా ప్రతి నియోజకవర్గానికి మూడు నుంచి 6 విద్యుత్ ఉప కేంద్రాలు నిర్మించడమే లక్ష్యంగా ఈరోజు జిల్లాలో ఈ శంకుస్థాపనలు చేపట్టమని మంత్రి తెలిపారు. పామాయిల్ తోటలకు లోవెల్టేజీ సమస్యలు రాకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. అడవి స్థానంలో ఆయిల్ ఫామ్ సాగు చేపడుతున్నారని జిల్లా కలెక్టర్ ప్రోత్సాహంతో గిరిజనులు పోడు భూమిలో ఎక్కడైతే నీటి సౌకర్యం లేదో అక్కడ వెదురు పెంపకం ద్వారా ఆదాయం గడించి గిరిజనులు ఆర్థిక అభివృద్ధి చెందుతున్నారని అదేవిధంగా ఆయిల్ ఫామ్ సాగులో అంతర్పంటగా మునగ సాగు చేపడుతూ కలెక్టర్ సారథ్యంలో రైతులు అభివృద్ధి చెందుతున్నారు అన్నారు. ఒక మాట చెప్పగానే దానిపై అధ్యయనం చేసి, పరిశీలించి దానికి



కావలసిన అన్ని ప్రణాళికలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర ప్రభుత్వానికి పంపించి అనుమతులు తీసుకుంటున్న డైనమిక్ కలెక్టర్ ఉండటం ఈ గిరిజన ప్రాంతం అదృష్టం అని మంత్రి కొనియాడారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కొరకు జిల్లా కలెక్టర్ ప్రతిపాదించిన వెంటనే ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారని ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి జిల్లా విద్యార్థులు రాణిస్తారని మంత్రి ఆకాంక్షించారు. త్వరలోనే ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, వైరా శాసనసభ్యులు రాందాస్ నాయక్, ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి, సింగరేణి సిఎండి బలరాం, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీవో రాహుల్, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విద్యతోనే సమాజంలో అసమానతలను తగ్గించే అవకాశం : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మొదటి పేజీ తరువాయి

మనం ఎక్కడ, ఏ ప్రాంతంలో పుట్టాం, ఎలాంటి పరిస్థితుల్లో పెరిగాం వంటి అంశాలు మన చేతిలో లేవని, మనం చేసే శ్రమతో మన పరిస్థితులను మార్చుకోవచ్చని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తగ్గించేందుకు విద్య ఎంత గానో ఉపయోగపడుతుందని తెలిపారు. మనం నిర్దేశించుకున్న లక్ష్యం సాధించే వరకు శ్రమ కొనసాగించాలని, చివరి మెట్టు ఎక్కే వరకు దేవుని దర్శనం కాని విధంగా ఓపికగా శ్రమిస్తేనే మంచి సక్సెస్ దొరుకుతుందని అన్నారు. ఆశించిన ఫలితం రాని సమయంలో నిరుత్సాహ పడకుండా మరింత మెరుగ్గా కృషి చేయాలని తెలిపారు. ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి ఫలితాల్లో అద్భుతమైన విజయాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందిస్తూ, పదవ తరగతి ఫలితాల్లో వచ్చిన ఫలితాలతో సంతృప్తి పడకుండా జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని, అప్పటి వరకు నిరంతరాయంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. దేశంలో సంస్కరణలు వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్య, వైద్య రంగాల పట్ల కొంత నిర్లక్ష్యం జరిగిందని అన్నారు. ప్రస్తుతం విద్యా, వైద్యం పట్ల ప్రభుత్వం అధిక శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజలు శ్రద్ధ వహించాలని,హౌవి ఉచిత పాఠశాలలు అనే ఆలోచన తీసివేయాలని, ప్రజలు చెల్లించిన పన్నులతోనే ప్రభుత్వ ఉపాధ్యాయులు జీతాలు తీసుకుంటున్నారని, ప్రైవేటు పాఠశాలల్లో ఎలాగైతే ప్రశ్నిస్తామో అదే



విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా తల్లిదండ్రులు ప్రశ్నించాలని కలెక్టర్ కోరారు. మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించు కోవాలని, లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి నెల జరిగే పేరెంట్ టీచర్స్ సమావేశాలకు రెగ్యులర్ గా హాజరు కావాలని, పిల్లలు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో గమనించి, దానిని క్రమ పద్ధతిలో మెరుగుపరిచేందుకు ఉపాధ్యాయులతో కలిసి తల్లిదండ్రులు పని చేయాలని కలెక్టర్ సూచించారు. ఇంటిలో కూడా పిల్లలు తప్పనిసరిగా కొంత సమయం చదివేలా చూడాలని అన్నారు. ప్రజల కోరికలోమార్పు వస్తే ఆటోమేటిక్ గా ప్రభుత్వ విద్య బలోపేతం అవుతుందని అన్నారు. మంచి పాఠశాలలు, మంచి ఆస్పత్రులు కావాలని, ఓటు హక్కు వినియోగ సమయంలో ఈ డిమాండ్లను ప్రజాప్రతినిధుల ముందు పెట్టాలని కలెక్టర్ తెలిపారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యార్థులకు విద్య అవకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని ఉచిత సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటానికి సేవా సహాయాలు చేస్తూ విద్యార్థులకు విమాన ప్రయాణంతో ఢిల్లీకి 3 రోజుల విద్యా యాత్ర పార్లమెంట్ భవన్, రాష్ట్రపతి భవన్, ఇతర జాతీయ ప్రాముఖ్యత కలిగిన స్థలాలను సందర్శించే విధంగా మరిచిపోలేని అనుభూతి కల్పిస్తున్న శ్రీ మిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ ప్రతినిధులను జిల్లా కలెక్టర్ అభినందించారు. అనంతరం ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్ లు, సామినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్ధలకు ల్యాప్ టాఫ్ లు కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, శ్రీ మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్, డైరెక్టర్లు రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయి గ్యాస్ నగేష్, ఎన్ఆర్ఐ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్, విద్యార్థులు, తల్లిదండ్రులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ రవాణా జరిగితే పోలీసులకు సమాచారం ఇవ్వండి



ఖమ్మం టౌన్, సూర్య న్యూస్: ఏ సంస్థలు/ కార్యకర్తలు వాహనాలను స్వయంగా అడ్డుకోవద్దు ఎవరైనా నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్ పశువుల అక్రమ రవాణా జరుగుతున్నట్లు సమాచారం వుంటే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏ సంస్థలు/ కార్యకర్తలు/ఇతరులు ఎవరైనా చట్టాన్ని అతిక్రమించి వాహనాలను స్వయంగా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ఇప్పటికే ఏడు చెక్ పోస్టుల ద్వారా పకడ్బంది చర్యలు తీసుకోవడం జరిగిందని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించామని తెలిపారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు స్పష్టం చేశారు. అక్రమ రవాణానియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారివాహనాలు సీజ్ చేస్తారని పెర్కొన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా జరుపుకునేలా అవసరమైన చోట్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# ఘనంగా పెద్దమ్మ తల్లి జాతర



**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల పరిధిలోని చుంచుపల్లి తండా లో పెద్దమ్మ తల్లి జాతర ను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే ఈ జాతర సందర్భంగా అక్కడ పూజారులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతర సందర్భంగా అడవి నుండి పెద్దగుట్ట నుండి సర్వల్ కర్రలను తీసుకొస్తారు. ఈ కర్రలు తేవడానికి రెండు రోజులుగా కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యచరణ రూపొందిస్తారు. సాయంత్రము ఈ సర్వల్ ను తీసుకువచ్చి గుడి చుట్టూ మూడు ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఈ ఊరేగింపులో అనేకమంది యువకులు గ్రామస్తులు భారీగా పాల్గొంటారు. ఈ జాతరలు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగింపు అనంతరం ఆ కర్రలను కనులను నరికి మొక్కలు చేసి ఆదివారం ఉదయం తెల్లారి జామున. హెూమ గుండము నిర్మిస్తారు. అమ్మవారికి మేకపోతులు కోళ్లను బలిస్తారు.

# జూన్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయండి





### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

### జాతీయ లోక్ అదాలత్ పై పోలీసు అధికారులు, ఇన్సూరెన్స్ ప్రతినిధులతో సమీక్ష సమావేశం

**ఠతగుడెం,సూర్య (మేజర్ న్యూస్)–** జూన్ 14 వ తేదీన జరగనున్న జాతీయ లోక్అదాలత్ ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాలులో పోలీస్ అధికారులతో, ఇన్సూరెన్స్ కంపెని న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన రాజీకాదగిన పెండింగ్ క్రిమినల్ కేసులు, ఇ –పిటి కేసుల వివరాలను ఠాణాల వారిగ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల పరిష్కారానికి అందరు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సారి జరిగే జాతీయ లోక్ అదాలత్ లో అత్యధిక కేసులను పరిష్కరించడం ద్వారా జిల్లాను ఉన్నత స్థానంలో తీసుకురావడం కోసం పోలీస్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను వీలైనంత త్వరగా పరిష్కరించుకోవాలని తెలిపారు. మోటార్ వాహన ప్రమాద బాదితుల కేసులలో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ మాట్లాడుతు లోక్ అదాలత్ లో రాజీపడటం వలన కక్షిదారులకు సమయము, డబ్బు వృధా కాజాలదని తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారిగా పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, మనోవర్తి, మోటార్ వాహన ప్రమాద కేసులు, బ్యాంకు కేసులు,తెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు పరిష్కరించుకొనుట కొరకు కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.సాయి శ్రీ, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు, పీపీ పీవీడీ లక్ష్మి, ఏపీపీ లు, పోలీస్ అధికారులు, సీనియర్ న్యాయవాదులు ఎస్వి రామారావు, బాగం మాధవరావు, గాదే రామచంద్ర రెడ్డి, అంబటి రమేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శాలువాతో సత్కరించిన కోనేరు పూర్ణచందర్రావు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెంలో శనివారం పర్యటించిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి లను కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి, మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు లయన్ కోనేరు పూర్ణచందర్రావు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పూల బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటుకు కృషి చేస్తా

### ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి



**కొత్తగూడెం,సూర్య(మేజర్ న్యూస్)–** హైదరాబాద్ తర్వాత.. రెండో అతిపెద్ద పారిశ్రామిక కేంద్రమైన కొత్తగూడెంలో విమానాశ్రయ ఏర్పాటు కోసం కేంద్రస్థాయిలో కృషి చేస్తున్నట్లు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. జిల్లాలో విద్యుత్ ఉప కేంద్రాలు, కార్యాలయాల శంకుస్థాపన మరియు హై లెవెల్ బ్రిడ్జిల ప్రారంభోత్సవ శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క మల్లు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో ఎంపీ మాట్లాడుతూ గతంలో కేంద్ర విమానాయన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని పలుమార్లు కలిశామని, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా.. నుంచి కేంద్ర ప్రత్యేక బృందం కూడా వచ్చి సర్వే చేసిందని గుర్తు చేశారు. ఇక్కడి కలెక్టర్.. కేంద్రానికి ఓ రిపోర్ట్ కూడా ఇవ్వబోతున్నారని అన్నారు. అలాగే.. ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించిన ముగ్గురు మంత్రులు ఉన్నారని, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల అభివృద్ధికి వారు రాష్ట్రంలో మిగతా జిల్లాలన్నింటీ కంటే ఎక్కువ నిధులు ఇక్కడికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారని వివరించారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** మైనార్టీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్స్ బ్రోచర్ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐడిఓసి కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడ్మిషన్స్ అన్ని సక్రమంగా ఫిల్ చేయాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని స్కూళ్లలో ఉన్నటువంటి సమస్యలను తన దృష్టికి తీసుకు వచ్చినట్లయితే సమస్యలను పరిష్కరించుటకు ప్రత్యేకమైన ప్రణాళికను తయారుచేసి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. విద్యార్థుల విద్య గురించి టీచర్స్ అందరు కూడా శక్తి వంచన లేకుండా కష్టపడి విద్యార్థుల భవిష్యత్తుని తీర్చిదిద్దాలని తీర్చిదిద్దాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో విద్యా చందన అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, సిపిఓ, ఆర్ ఎల్ సి జిల్లాలో ఉన్నటువంటి అందరు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్సు, ప్రైవేట్ బిల్డింగ్ ఓనర్స్ హాజరైయ్యారు.

# నేడు సాయి ఎక్స్ లెటంట్ స్కూల్లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్)–** ఖమ్మం సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, సాయి ఎక్సలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగాహెల్త్ క్యాంపును నిర్వహిస్తున్నారు.ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంప్ సాయి ఎక్స్ లెంట్ స్కూల్ లో ఏర్పాటు చేస్తున్నారు. హెల్త్ క్యాంప్లో ఖమ్మంలోని సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్లో ఎంతో అనుభవం కలిగి ఎన్నో ఏళ్లుగా షుగర్,బిపి థైరాయిడ్ వ్యాధులకు ప్రత్యేక వైద్య నిపుణులు రుద్రం గౌతమ్ నరేష్, తక్కెళ్ళపల్లి వరుణ్ ఆర్తో రుమటాలజిస్ట్ మోకాలు, నడుము, వెన్నుపూస, జాయింట్ పెయిన్స్ ప్రత్యేక వైద్య నిపుణులు, డాక్టర్ అనిల్ జనరల్ సర్జన్,డాక్టర్ అప్పిరెడ్డి చెవి, ముక్కు, గొంతు ప్రత్యేక వైద్య నిపుణులు,డాక్టర్ గ్రీష్మ స్త్రీ ప్రసూతి సంతాన వైద్య నిపుణుల ఆధ్వర్యంలో షుగర్, బిపి, థైరాయిడ్, మోకాళ్ళ నొప్పులు, నడుము, మెడ నొప్పులు,చెవి,ముక్కు,గొంతులకు సంబంధించిన సమస్యలతో పాటు స్త్రీలకు సంబంధించిన అన్ని రకాల సమస్యలను ప్రత్యేకంగా పరీక్షించబడతాయని నిర్వాహకులు తెలిపారు. క్యాంపులో వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను ఇవ్వనున్నట్లు తెలిపారు.ఈ సదావకాశాన్ని మండల పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# గుండెపోటుతో మృతి చెందిన ఉపేందర్

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని పెద్దరాంపురం గ్రామానికి చెందిన పుణ్యపు ఉపేందర్ (23)గుండెపోటుతో శనివారం మృతిచెందాడు.విషయం తెలుసుకున్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పొత్తినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు గ్రామానికి చేరుకొని ఉపేందర్ బౌతికాయానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.మృతుని తండ్రి వీరభద్రయ్య సిపిఎం పార్టీ గ్రామ నాయకులు కావడంతో ఆపార్టీకి చెందిన రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఉపేందర్ కి నివాళులు అర్పించిన వారిలో వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్ర%శీ% నాయక్,జిల్లా కమిటి సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ,తండు ప్రవీణ్ పార్టీగ్రామ కార్యదర్శి పరిమళ నాగయ్య, వడ్లమూడి రామారావు,బండారు మహేష్, జంగిలి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.


VIJAYA ENGINEERING COLLEGE
VEC
(Approved by AICTE, New Delhi & Affiliated to JNTUH, Hyderabad)
Wyra Road, Ammapalem, Khammam-Phone :9951962799, 9951262799
9542782799, 9949064353, Email : vec.vijaya@gmail.com, www.vjeckmm.edu.

FACULTY RECRUITMENT

Applications are Invite from Suitable Candidates with good academic record and expereince for a few faculty positions in the departments of

CSE, CSE(AI&ML), CSE (DATE SCIENCE)
ECE, EEE, PHYSICS, CHEMISTRY
MATHEMATICS, ENGLISH, MBA

Qualifications, Experience & Salary : As per AICTE Norms

* salary is not a contstraint for deserving candidates.
* NET/SLET/SET of Ph.D is complusory for Maths, Chemistry, Physics & English Candidates
* Minimum two years experience is required for MBA Faculty.

Interested and eligible candidates can apply by sending their latest resume along with certificates by mail to vec.vijaya@gmail.com immediately.

P.USHA KIRAN KUMAR, M.Tech
Secretary


# వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటు పడకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి

### రోజుకు 2.2 లక్షల టన్నులబొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలి

### చైర్మన్,ఎండీ ఎన్. బలరామ్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** వర్షాకాలం సమీపిస్తూన్న నేపథ్యంలో సింగరేణి సంస్థలో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా కుంటుపడకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్, ఎండీ ఎన్. బలరామ్ అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లను కోరారు.శనివారం ఆయన కొత్తగూడెం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, డైరెక్టర్లతో ఉత్పత్తి పై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఓపెన్ కాస్ట్ క్వారీలలో నీరు నిలిచి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ముందస్తుగా సంపులలోని నీటిని తొలగించడం కోసం తగినన్ని మోటారు పంపులను సమకూర్చుకొని సంసిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. గనులవారీగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. రోజుకు కనీసం 2.2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 2.4 లక్షల టన్నుల బొగ్గు రవాణా సాధించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్ ఈ అండ్ ఎండి. సత్యనారాయణ రావు, డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్, పా కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూమెంట్ ఎస్‌డి. ఎం సుభాని, డైరెక్టర్ సిపి పి మనోహర్, జిఎం మార్కెటింగ్ ఎన్. వి రాజశేఖర్ రావు లతో పాటు అన్ని ఏరియాలోని జనరల్ మేనేజర్లు, కార్పొరేట్ లోని వివిధ విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

ఆదివారం 18, మే, 2025

# ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేయాలి

## అమలుకై 19న ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా

### సిపియం మండల కమిటీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** సిపిఎం పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలుకై 19వ తారీకు ఎమ్మార్వో కార్యాలయం ముందు నిర్వహించనున్నట్లు సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు తెలిపారు. ఈ సందర్భంగా విఠల్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు పేదలందరికీ ఇవ్వాలని రాజీవ్ వికాస్ పేరు మీద ఇచ్చే లోను పార్టీలకతీతంగా అందరికీ ఇవ్వాలనిఅన్నారు. మహిళలకు రూ.2500 తక్షణమే ఇవ్వాలనిఅన్నారు. రైతు భరోసా నాలుగు ఎకరాల వరకే ఇచ్చారని మిగిలిన వారికి తక్షణమే రిలీజ్ చేయాలని అన్నారు. బ్రహ్మలకుంట, లంకపల్లి, పార్థసారథి పురం, కడుపేదలైన గిరిజనులకు పోడు భూములకు కరెంటు సౌకర్యం కల్పించాలని రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలని సర్వేల పేరుతో లేట్ చేయటం సరి కాదని ఆయన అన్నారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరపతి రావు అనేక గ్రామాల్లో పేద ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ఇంటి సౌకర్యం లేక బ్యాంకు రుణాలు అందక కనీస అవసరాలు తీర్చుకోలేని దిష్టికి ఉన్నారని మా సర్వేల ద్వారా వెళ్ళడైయిందని అన్నారు. వాటి పరిష్కారం కోసం 19వ తారీఖున ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు తడికమళ్ళ చిరంజీవి, రాజునేని మంగమ్మ, బేతి తిరుపతమ్మ, రజిని, కృష్ణకుమారి, రంబాయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో మెగా జాబ్ మేళా పోస్టర్ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరాశాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ హాయ్ రా నియోజకవర్గ యువత యువకులకు ఉద్యోగ కల్పన కోసం వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 24-05-2025 న శనివారం నాడు నిర్వహించనున్నారు ఈ యొక్క ఉద్యోగ కల్పన మెగా జాబ్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని దానికి సంబంధించిన పోస్టర్ను శనివారము డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి స్వగృహంలో వైరా ఎమ్మెల్యే మాలో రామదాసు నాయక్ తో కలిసి ఆవిష్కరించినారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, పణితి శ్రీను, నాయకులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి, తదితరలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ విగ్రహా ఏర్పాటుకు సహకరించిన పోట్రు ప్రవీణ్‌కు సన్మానం



**కల్లూరు మే 17(సూర్య న్యూస్) :** మండల పరిధిలోని యజ్ఞనారాయణపురం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహం ఏర్పాటుకి సహకరించిన యర్రబోయినపల్లి నివాసి పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పోట్రు ప్రవీణ్‌ని యజ్ఞ నారాయణపురం గ్రామానికి చెందిన యువకులు ఎర్రబోయినపల్లిలోని తన నివాసగృహం లో ప్రవీణ్ శనివారం శాలువతో సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా విగ్రహా ఆవిష్కరణకు సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పార్టీలకు అతీతంగా ట్రస్టు ద్వారా ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పనిచేస్తున్నందుకు అభినందించారు. అన్ని వర్గాల వారిని ఆదరిస్తూ,నిర్భయంగా, నిస్వార్థంగా పనిచేయడం గొప్ప విషయం అన్నారు. ఆయనలోని స్పష్టత, ధైర్యం, యథార్థ నాయకత్వానికి నిదర్శనమన్నారు. మాటలతో కాకుండా, మార్పు కోసం పనిచేస్తున్న ప్రవీణ్ లాంటి యువ నాయకులు సమాజానికి అవసరమని అన్నారు.. ఈ కార్యక్రమం లో సామినేని నవీన్ చౌదరి,సామినేని నరేష్, ఆళ్ళ కమలాకర్ రావు, కట్టా నరేష్, చేరుకుమల్లి సైదులు, ఇజం వంశి కృష్ణ, సాయి కిరణ్, కొంగర మహేష్,తూదెడ్డి హరికృష్ణ, నున్నా జవ్వంత్, ప్రవీణ్ ముఖ్య అనుచరుడు గద్దె నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 29 నుండి 31వరకు ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణా తరగతులు

## రాష్ట్ర ట్రై కార్ చైర్మన్ బిల్లయ్య నాయక్





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్) –** ఈ నెల 29 నుండి 31 వరకు పాల్వంచ మండలంలోని కిన్నెరసాని లో ఆదివాసి కాంగ్రెస్ శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర గిరిజన ఆర్థిక సహకార సంస్థ (ట్రైకార్)చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్ తెలిపారు. పాల్వంచనుండి మహబూబాబాద్ వెళ్తుండగా ఇల్లందులో కలిసిన విలేకరులతో బెళయ నాయక్ మాట్లాడారు. దేశ వ్యాపితంగా 25 వేల మంది సుశిక్షితు లైన కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తలను తయారుచేసేందుకు ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏ ఐ సి సి) తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపిసిసి)ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాపితంగా వుమ్మడి జిల్లాల వారీగా కార్యకర్తల శిక్షణా కార్యక్రమా లు జరుగుతున్నాయని తెలిపారు .కిన్నెరసాని శిక్షణా కార్యక్రమా ల కేంద్రాన్ని పరిశీలించి నిర్వహణ ఏర్పాట్ల పై తగిన సూచనలు ఇచ్చినట్టు తెలిపారు. దేశంలో జరుగుతున్న పరిణామాలు. సవాళ్లు కర్తవ్యాలు రాజ్యాంగ చట్టాల పై అవగాహన కల్పించడం ద్వారా కాంగ్రెస్ శ్రేణుల ను సైద్ధాంతిక పరంగా సిద్ధం చేసేందుకు ఏఐసిసి విన్నూత్న కార్యక్రమం చేపట్టిందన్నారు. ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వుమ్మడి శిక్షణా తరగతులు మూడు రోజుల పాటు జరుగుతాయని తెలిపారు. ఈ నెల 29 న ఆదివాసీ కాంగ్రెస్ శిక్షణా కార్యక్రమా లను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రారంభిస్తారని. అతిథులుగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. మంత్రి సీతక్క అటవీ అభివృద్ది సంస్థ చైర్మన్ పొడెం వీరయ్య పాల్గొంటారని తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్. ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు కొప్పుల రాజు హాజరవుతారని వెల్లడించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ శిక్షణా తరగతుల కు ఒక్కో మండలం నుండి ఇద్దరు పురుషులు. ఒక మహిళా ప్రతినిధి హాజరు అవుతారని బెల్లయ్య నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జాతీయ యూనివర్సిటీ సెనేట్ సభ్యులు బాలు చౌహాన్ తదితరులు ఉన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మే వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి... ఏఓ బాలాజీ



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) :** వ్యవసాయ సాగు సమయానికి ముందు నకిలీ విత్తనాలు అమ్ముకోవడానికి గ్రామాలలో కి వస్తారని రైతులు వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి డి బాలాజీ శనివారం నిర్వహించిన సమావేశంలో తెలిపారు.అతి తొరలో నైరుతి ఋతుపవనాల సమీపిస్తున్న తరుణంలో వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందు నకిలీ విత్తనాలు విక్రయ దారులు గ్రామాల్లోకి చేరుకొని తక్కువ ధరకు కావాల్సిన అన్ని రకాల విత్తనాలు మా వద్ద ఉన్నాయని,అక్కడామ్మినాము,ఎక్కడ ఇచ్చాము అంటూ పేక్ అడ్రస్ రైతుల ఫోన్ నెంబర్ లకు ఫోన్ చేసి మాట్లాడించి విక్రయించేందుకు ప్రయత్నిస్తారు. రైతులు వారి మాటలకు పడిపోవకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రధానంగా గ్రామాలలో వారికి సంభందించిన వారినీ కమీషన్ రూపంలో ఏజెంట్లను ఏర్పాటు చేసుకుంటారు.ప్రభుత్వం నుండి అనుమతి పొందిన షాప్ లో ఇచ్చేవి మావి ఒకే కంపెనీ విత్తనాలను షాప్ వారు రెంటూ,గుమ్మస్తల జీతాలు కలిపి ఎక్కువ ధరకు విక్రయూస్తారని అంటూ మా విత్తనాలు తక్కువ ధరకు ఇస్తామని నమ్మబలికి మోసం చేస్తారని ఉదయ 5 నుండి 8గంటల వరకు,రాత్రి 7 నుండి 10 గంటల వరకు గ్రామాలలో ఎజెంట్స్ తో కలిసి తిరిగి ప్రచారం చేస్తారని తెలిపారు. లూజ్ విత్తనాలు,గుడ్డసంచుల్లో,కంపని పేర్లు లేకుండా అన్నిరకాలకు సంభందించిన నకిలీ విత్తనాలు అమ్మే వారు కనిపిస్తే వెంటనే వ్యవసాయ శాఖకు సంభందించిన అధికారులకు సమాచారం ఇవ్వాలని 8977748710 నెంబర్ కి ఫోన్ చేయాలని తెలిపారు.

# సింగరేణి మండల ఏకలవ్య కళాశాలలో ఖాళీల భర్తీకి దరఖాస్తుల అహ్వానం..



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి మే17) మండలంలోని ఏకలవ్య మోడల్ స్కూల్‌లో ఇంటర్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ కొరకు దరఖాస్తులు కొరుతున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు తెలిపారు.ఖమ్మం,భద్రాద్రికొత్తగూడెం జిల్లాల పరిధిలోని 8 ఏకలవ్య స్కూళ్లలో 302 ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయటం జరుగుతుందన్నారు. సింగరేణి ఏకలవ్య కో ఎడ్యుకేషన్ స్కూల్‌లో ఎంపీసీలో బాలికల విభాగంలో నాల్గు, బైపీసీలో బాలుర విభాగంలో ఐదు, సీఈసీ గ్రూపులో బాలురు 9 సీట్లు, బాలికలకు 15 సీట్లు మొత్తం 33 సీట్లు ఖాళీగా ఉన్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ఖాళీ సీట్లకు ఈనెల 24 వ తేదివరకు అన్ని ఏకలవ్య స్కూళ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు.అన్ని సీట్లు ఎస్టీ అభ్యర్థులతో నింపటం జరుగుతుందన్నారు.ఎంపిక మెరిట్ ఆధారంగా జరుగుతుందని, కౌన్సిలింగ్ ను ఈనెల 26నవ తేదిన చర్ల ఏకలవ్య స్కూల్‌లో జరుగుతుందని తెలిపారు. ఆసక్తిగల ఎస్టీ విద్యార్థులు జన్మదృవీకరణ,టీసీ,ఎస్ఎస్‌సీ మోమో, స్టడీ కండక్ట్, కులం,ఆదాయ దృవీకరణ పత్రాలతో పాటు ఆధార్ కార్డు నకళ్లతో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

# బీటెక్ విద్యార్థిని చెరుకూరి నివేదిత కు రూ 35000 ఆర్థిక సాయం



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా మరియు వైరా మండల డాక్టర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కాలేజీ ఫీజులు నిమిత్తం ఆర్థిక సాయం అందించారు వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన నిరుపేద విద్యార్థిని చెరుకూరి నివేదిత కలకత్తాలోని దుర్గాపురం ఎన్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుంది 4 సంవత్సరం కాలేజీ ఫీజులు నిమిత్తం వైరా మండల డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ దారెల్లి కోటయ్య చొరవతో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ 35వేలనువైరాసాయిబాబామందిరంలోనివేదితతండ్రికిఅందించారు ఈ సందర్భంగా ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కాపామురళికృష్ణమాట్లాడుతూ పై చదువులనిమిత్తం ఆర్థిక స్తోమత లేని అనేక మంది విద్యార్థులని లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా చేయూతనందించిందని తెలిపారు నిరుపేద విద్యార్థులను ఆదుకోవడంలో క్లబ్బు ఎల్లవేళలా ముందుంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు కార్యక్రమంలో జిఎస్టి కోఆర్డినేటర్ ఉంద్రుశ్యాంబాబుజిల్లా క్యాబినెట్ జాయింట్ సెక్రెటరీ లగడపాటి ప్రభాకర్ రావు క్లబ్ సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ మీల్స్ ఆన్ వీల్స్ చింతోజు నాగేశ్వరరావుడాక్టర్ పెండ్యాల భాస్కరరావు జిల్లా కమిటీసభ్యులువైబుచ్చిరామారావు సభ్యులు గద్దె నీరజ చెరుకూరు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
ఆదివారం 18, మే, 2025

## వివాహావేడుకల్లో పాల్గొన్న కూసన వీరభద్రం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)**- కొత్తగూడెం ఏరియాలోని పీవీకే 5 రిటైర్డ్ పి ఏ సగ్గుర్తి నాగేశ్వరావు కుమారుడు ప్రవీణ్ కుమార్ వివాహం రుద్రంపూర్ లోని ఆర్ సి ఓ ఎ క్లబ్ లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకల్లో మాజీ ఎంపిటీసి, టీబిజికెఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో కూసన మిత్ర బృందం ఎండీ రజాక్, పాలడుగు శ్రీనివాస్, చిలక రాజయ్య, సకినాల సమ్మయ్య, శ్రావణ్,శ్రీకాంత్, వెంకటేశ్వర్లు, రమేష్,రఘు, ఎస్. నాగేశ్వరావు, బోయపాటి నాగేశ్వరావు తదితరులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించాలి

### మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వినతి



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)**- పాల్వంచలో 800 మెగా వాట్ల విద్యుత్ కేంద్రాన్ని కొత్తది నిర్మించాలని టి.యస్.పి.ఇ.యు. 1535 యూనియన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కను కోరారు. ఈ మేరకు శనివారం మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు ఎం.ఏ.వజీర్ మాట్లాడుతూ పాల్వంచ ప్రజల కోరిక మేరకు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు రాష్ట్ర ప్రభుత్వాని కోరారని తెలిపారు. పాల్వంచ కేటిపియస్ లో ఏ, బి, సి స్టేషన్లు తీసివేసిన తరువాత కొన్ని వందల ఎకరాలు జెన్కో కి సంబంధించిన స్థలం ఉందని, ఇక్కడ కేటిపియస్ లో అందుబాటులో సింగేరణి బొగ్గు, కిన్నెరసాని నీరు జెన్కో స్థలము అన్ని వనరులు ప్లాంటు నిర్మించడానికి ఉన్నాయన్నారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం వారు 800 మెగా వాట్ల ప్లాంటు నిర్మించడానికి సీరియస్ గా తీసుకొని, మన తెలంగాణాలో 2400 మెగావాట్ల డిమాండ్ ఉన్నందున, ఈ 800 మెగావాట్ల ప్లాంటు నిర్మాణం మన రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరం ఉందని,. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇక్కడ రెండు 800 మెగావాట్ల యూనిట్లు వస్తాయని ఈ నియోజకవర్గంలో నిరుద్యోగ యువత, ప్రజలంతా ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రజల అవసర నిమిత్తం నిరుద్యోగులకు ఉపాది అవకాశం ఉన్నందున ఈ ప్లాంటు తప్పనిసరిగా నియమించాలని కోరారు.

## పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం

**ఇందిరమ్మ ఇళ్లకు కొమరం భీం కాలనీ పేదలు అర్హులు కాదా?**

**ప్రభుత్వానికి వీరి బాధలు పట్టవా ?**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా**





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)**- పేదలకు ఇళ్లు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. మండలపరిధిలోని కొమరం భీం కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని స్థానిక కొమరం భీం కాలనీ నుండి చుంచుపల్లి ఎమ్మార్వో ఆఫీస్ వరకు ప్రదర్శన నిర్వహించి అనంతరం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కొమరం భీం కాలనీలో గత ఏడు సంవత్సరాల నుండి ఇల్లు లేని పేదలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని ప్రభుత్వాలు మారుతున్న వీరికి ఇళ్ల స్థలాలు మాత్రం ఇవ్వడం లేదని ఆయన ఆరోపించారు. ఎండా వాన చలిలో ఎన్ని ఇబ్బందులు వచ్చినా అక్కడే నివాసం ఉంటున్నారన్నారు. ఎన్నికలకు ముందు పేదలందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని హామీ ఇస్తూ గెలిచిన తర్వాత ఓడ దాటాక బోడ మల్లయ్య అన్న చందంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కొమరం భీం కాలనీ పేదలకు వర్తించదా? వారు పేదవారు కాదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్ల స్థలాలు దక్కేవరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఇళ్ల స్థలాలు దక్కేవరకు పేదలు ఐక్యంగా ఉద్యమించాలని, పేదల పోరాటానికి ఎర్రజండా ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ కళావతికి ప్రజల వ్యక్తిగత దరఖాస్తులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, రేపాకుల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, నాయకులు డి వీరన్న, బాలకృష్ణ, రాములు, రఘు, రమ, సంధ్య, నాగదుర్గ, రుహీనా, రసూల్, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తిగత జీవితాలలో ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలి





### ఏరియా జిఎం షాలేం రాజు

### జీఎం కార్యాలయంలో రక్తపోటు పై అవగాహన సదస్సు

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్) -** ప్రపంచ రక్తపోటు దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో శనివారం రక్తపోటు అవగాహన సదస్సును నిర్వహించారు. సింగరేణి మెడికల్, హెల్త్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జి.ఎం. ఎం.షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్ డిస్పెన్సరీ మెడికల్ ఆఫీసర్ ఎం పరశురాములు సమక్షంలో కొత్తగూడెం ఏరియాలోని జిఎం కార్యాలయ సిబ్బందికి డాక్టర్ డి . లలిత, హెల్త్ ఆఫీసర్, మెయిన్ హాస్పిటల్ వారితో అవగాహన సదస్సును ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు వారి వారి వ్యక్తిగత జీవితాలలో మంచి ఆరోగ్య అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. అలాగే శారీరక శ్రమ, వ్యాయామానికి తప్పనిసరిగా సమయాన్ని కేటాయించాలన్నారు. డాక్టర్ డి.లలిత మాట్లాడుతూ ప్రపంచ రక్తపోటు దినోత్సవం ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరు వారి రక్తపోటుకు సంబంధించిన వివరాలను కచ్చితంగా తెలుసుకొని దానిని నియంత్రించాలని, ఎక్కువ కాలం జీవించి ఉండాలన్నారు. రక్తపోటు అనేది దీర్ఘకాలంగా మన శరీరంలో సంభవించే మార్పు అని, రక్తపోటుకు గుండెకు ప్రత్యేక సంబంధం ఉంటుందని, గుండెకు సంబంధించిన ప్రమాదాల కారకాలలో రక్తపోటు ప్రధానమైనదని, ఇది అత్యంత సాధారణమైన హృదయ సంబంధిత రోగాలను కలగజేస్తుందని, రక్తపోటు పెరిగితే గుండె, మెదడు, కిడ్నీలు మొదలైనవి చెడిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలామంది రక్తపోటుతో బాధపడుతున్నారని, వారికి రక్తపోటు పై అవగాహన సరిగా లేనందున దానిని అరికట్టుకొనుటలో విఫలమై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు ప్రతి ఐదుగురిలో ఒకరికి మాత్రమే రక్తపోటు అదుపులో ఉంటుందన్నారు. అలాగే ఒక్కొక్కరికి ఒక్కోలా వారి రక్తపోటు ఉంటుంది, కొంతమందికి త్వరగా రక్తపోటు అర్థమవుతుందని కొందరికి తొందరగా కాదు అని అందువలన రక్తపోటు పరీక్షను తరచుగా చేసుకుంటూ మంచి ఆహారపు అలవాట్లను పాటించాలని సూచించారు. అలాగే ఎవరికైనా రక్తపోటు ఉన్నట్లయితే తగు జాగ్రత్తలు ఆహారపు అలవాట్లను పాటించినట్లయితే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని ప్రతి ఒక్కరూ వారి వారి వ్యక్తిగత జీవితాలలో తప్పనిసరిగా వారి ఆరోగ్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఈ సందర్భంగా కార్యాలయంలో పనిచేస్తూ, ఈ కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులకు, అధికారులకు తెలియజేశారు. అనంతరం రక్తపోటు దినోత్సవ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జిఎం చేతుల మీదుగా రక్తపోటు వివరాలకు సంబంధించిన పత్రాలను విడుదల చేసి హాజరైన ప్రతి ఒక్కరికి వాటిని అందించి రక్తపోటు నియంత్రణలో ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే హాజరైన ప్రతి ఒక్కరికి రక్తపోటు పరీక్షను నిర్వహించి రక్తపోటు ఉన్నవారికి తగు జాగ్రత్తలను, సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ ఎస్ఓటు జిఎం జీవీ కోటిరెడ్డి, ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) బి.శివ కేశవరావు, ఎస్ఓఎం ఎన్విరాన్మెంట్ తోట సత్యనారాయణ, ఇంచార్జ్ పర్చేస్ బి. మాధవ్, ఇంచార్జ్ క్వాలిటీ మదన్మోహన్, సీనియర్ పిఓలు మజ్జి మురళి, జి. సంఘమిత్ర, ఐటీ మేనేజర్ కే. శేషశ్రీ, మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ ఎం.పరశురాములు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ డి.లలిత, జిఎం ఆఫీస్ సిబ్బంది, మెడికల్ డిపార్ట్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం






### అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్

**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) -** రైతాంగ సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధమని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) పేర్కొంది. శనివారం కొత్తగూడెం కార్యాలయంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం కొత్తగూడెం డివిజన్ మహాసభ ను లింగాల వీరభద్రం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభను ఉద్దేశించి పార్టీ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి జాటోతు కృష్ణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా కార్యదర్శి కల్లూరి కిషోర్‌లు మాట్లాడారు. జిల్లాలోని ఎన్నో రైతాంగ సమస్యలు పరిష్కారం కొరకు రాజీలేని పోరాటాలు చేశామన్నారు. కల్తీ విత్తనాలు ఎరువులు నివారించాలని మార్కెట్ సౌకర్యాలు, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, పార్లమెంటులో చట్టం చేయాలని కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని కేంద్రం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని అనేక సమస్యలపై పోరాటాలు చేసి రైతుల పక్షాన నిలబడుతుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అఖిలభారత ఐక్య రైతు సంఘం మహాసభలు దమ్మపేట మండలం దమ్మ పేటలో ఈనెల 24, 25 తేదీల్లో జరగనున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని రైతాంగ వర్గానికి వారు పిలుపునిచ్చారు. జిల్లాలో గిరిజన గిరిజన ఇతర పేదలు పోడుకొట్టుకొని సాగు చేసుకుంటున్న భూములకు హక్కు పత్రాలు కల్పించి ఆ భూములకు విద్యుత్తు సాగునీరు తదితర సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని సంఘం ద్వారా డిమాండ్ చేశారు. జిల్లాలో కేంద్రంలో ఏర్పడిన కిసాన్ మోర్చా ఎస్‌కేయం పిలుపులు అమలుకై ఐక్య రైతు సంఘం పాల్గొని నిరసన వ్యక్తం చేస్తుందని అన్ని వామపక్ష రైతు సంఘాలకు సమన్వయం చేస్తుందని వారు తెలియజేశారు. ఈ మహాసభలో ఐక్యరాయ్ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి ధర్మ. టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాలరావు. టియుసి జిల్లా సహాయ కార్యదర్శి పి సతీష్ తదితరులు ప్రసంగించారు. ఈ కార్యక్రమాలలో పియుసిఐ మండల్ నాయకులు రాయలసీద్ధి. ఐక్య రైతు సంఘం నాయకులు బైరి.వెంకన్న చింతా వెంకటేశ్వర్లు, లింగాల వీరభద్రం, తోటకూరి నరేష్, మండల నాయకులు జోగసారయ్య, వెంకన్న, నరేష్, కేశవరావు, వై .నాగభూషణం, గడ్డం రామచంద్రయ్య, ఎటీ.లక్ష్మి, చోటు. కుమారి, సుశీల, ఎట్టి నరసింహారావు, వెంకటమ్మ, పాపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ కార్పోరేట్ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి అనసూర్య

**కొత్తగూడెం,సూర్య (మేజర్న్యూస్) -** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ద్వారా నిర్వహించబడు కార్పోరేట్ కళాశాల ప్రవేశం కొరకు ఎస్ సి, ఎస్.టీ, బిసి, మైనారిటీ లకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి డి.అనసూర్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్పోరేట్ కళాశాల ప్రవేశం కొరకు మార్చి-2025 లో 10వ తరగతి పరీక్షల్లో సి.జి.పి.ఏ 7.0 / 400 మార్కులు పైన సాధించిన ఎస్ సి, ఎస్ టీ,బిసి, మైనారిటీ లకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థిని, విద్యార్థులు డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు.తెలంగాణ. ఈపాస్.సిజిజి. జిఓవి.ఇన్ వేబ్ సైట్‌లో ఈనెల 17 నుండి 31వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె తన ప్రకటనలో కోరారు.

# పామ్ ఆయిల్ సాగుతో రైతులకు ఆదాయం







**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్ :** ఖమ్మం రూరల్ మండలంలో పామాయిల్ సాగుతో రైతులు మంచి ఆదాయం పొందవచ్చు అని కూసుమంచి డివిజన్ వ్యవసాయ శాఖ వివరించారు శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బుద్ధిమల్ల గ్రామంలో రైతులకు పామాయిల్ సాగు విధానం గురించి ప్రభుత్వ సహకారం పై రైతులకు అవగాహన కల్పించారు .రైతులు సాంప్రదాయ పంటలు సాగుకు స్వస్తిపాలకాలు అన్నారు మార్కెట్లో లాభదాయక పంటలను గుర్తించి సాగు చేస్తే ఆశించి ఫలితాలు పొందవచ్చు అన్నారు ప్రస్తుతం పరిస్థితులు ఆయిలు సాగు జిల్లా రైతాంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు తక్కువ నీటి వనరులతో ఎక్కువ ఎకరాలో సాల్వ్ చేయి వనరులతో ఎక్కువ ఎకరాలో సాల్వ్ చేయిచ్చా అన్నారు అంతేకాకుండా ఈ పంట ప్రకృతి చేయాలను సైతం తట్టుకుంటుందన్నారు .ప్రభుత్వం భారీ రాయితీపై మొక్కలు అందజేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100% అయితే ఉండగా ఇతర రైతులకు 90% రాయితీ మొక్కలను అందజేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా డ్రిప్ ఇరిగేషన్ సైతం భారీగా రాయితీతో అందిస్తున్నట్లు చెప్పారు . పామాయిల్ అంతరా పంటలను కూడా సాగు చేయించారన్నారు దీంతో రైతులు అదన పాదాయం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రూరల్ మండల్ ఏవో ఉమా నగేష్, ఏఈఓ ఆదర్శ్, గోద్రెజ్ కంపెనీ ప్రతినిధులు మరియు స్థానిక రైతులు పాల్గొన్నారు

# మధిర పట్టణ టిడిపి నూతన కార్యవర్గం ఎన్నిక

### పట్టణ టి.డి.పి నూతన అధ్యక్షునిగా మల్లాది హనుమంతరావు





**మధిర సూర్య మేజర్ న్యూస్ :** మధిర పట్టణ తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం ఎన్నిక శనివారం ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ కన్వీనర్ డా. వాసిరెడ్డి రామనాథం అధ్యక్షతన జరిగినది. ఈ నూతన కార్యవర్గ ఎన్నికలకు మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకులు గుత్తా సీత్తయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మధిర పట్టణ టిడిపి నూతన అధ్యక్షులుగా మల్లాది హనుమంతరావు, ఉపాధ్యక్షులుగా మేడా వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా సట్టు వెంకటేశ్వరులు ఏకగ్రీవంగా ఎంపికయ్యారుమధిర మున్సిపాలిటీ లోని 22 వార్డుల టీడీపీ అధ్యక్ష కార్యదర్సులను పట్టణ కమటీ నుండి ఏకగ్రీవంగా వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్ర కమిటీ ఆమోదించన తదుపరి ప్రకటిస్తామని పరిశీలకులు గుత్తా సీతయ్య తెలియజేసారు.ఈ సందర్భంగా ము ఖ్యనాయకులు మాట్లాడుతూ మే 27,28,29 తేదీలలో కడపలో జరిగే మహానాడు కార్య క్రమములలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేయాలన్నారు. త్వరలో జరగనూన్న మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించాలనివారు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చేకూరి శేఖర బాబు రాష్ట్ర ఐటీడీపి మాజీ ప్రధాన కార్యదర్శి వేమురి సునీల్ కుమార్ మధిర రూరల్ మండల్ టీడీపీ బాధ్యులు మార్నీడు పుల్లారావు జిల్లా టీడీపీ మాజీ ఉపాధ్యక్షులు వంగాల రామకోటి రాష్ట్ర తెలుగుమహిళా నాయకురాలు మేడె పల్లి రాణి, కోనేరు రాణి అంగడాల పార్వతి తదితర నాయకులు పాల్గొన్నారు

# టీడిపి మండల కమిటీ ఎన్నికపై కుదరని ఏకాభిప్రాయం



### అధ్యక్ష పదవి కి ముగ్గురు...
### కార్యదర్శి కి ఏడుగురు పోటీ
### గ్రామ కమిటీల అభిప్రాయ సేకరణ చేసిన పరిశీలకులు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ మండల కమిటి ఎన్నిక పై నాయకుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో గ్రామ కమిటీల వారీగా అభిప్రాయ సేకరణ చేసి...జిల్లా కమిటి కి పంపించారు... ఈ సారి బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని రామాలయంలో శనివారం మండల కమిటి ఎన్నిక పై ప్రత్యేక సమావేశం. ను నిర్వహించారు. పరిశీలకులు గా యం. అప్పారావు సమక్షంలో ఎన్నిక పై చర్చ నిర్వహించారు.అధ్యక్ష పదవి ఎన్నిక పై ఏకాభిప్రాయం కు రావాలని పరిశీలకులు సూచించారు. కానీ నాయకుల మధ్య సమన్వయం లేక నూక హనుమంతరావు, సీతారాంబాబు,ఎన్.మల్లయ్య లు పోటీ పడ్డారు.అదే విధంగా ప్రధాన కార్యదర్శి పదవి కి వివిద గ్రామాలకు చెందిన నాయకులు గుండు శీను,టీ నాగేశ్వరరావు,వి హనుమంతరావు, వీరస్వామి,కారంగుల వీరబాబు,అడపాల రవీందర్,జి ప్రసాదులు పోటీపడ్డారు. ఊటీ తీవ్రంగా ఉండటంతో పరిశీలికులు గ్రామ కమిటీల వారిగా అభిప్రాయ సేకరణ చేశారు. కాగా ఈ సమావేశంలో ఈసారి మండల అధ్యక్ష పదవిని బీసీ సామాజిక వర్గం కు కేటాయించాలని రాష్ట్ర నాయకులు నూక హనుమంతరావు పుల్లయ్య లు డిమాండ్ చేశారు. నాయకుల మధ్య ఏకఅభిప్రాయం లేకపోవడంతో అభిప్రాయ సేకరణను జిల్లా కమిటీకి ఇవ్వనున్నట్లు పరిశీలకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తీగ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ స్వరూపనేని రామకృష్ణ,నాయకులు కరుణాకర్,గడిపూడి వెంకటేశ్వర్లు,పావులూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వైరాఎమ్మెల్యేని కలిసిన దండోరా అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్, గౌరవరపు డేవిడ్ రాజు



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ని శనివారం మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కోరిపల్లి శ్రీనివాస్, సామాజిక ఉద్యమ నేత గౌరవరపు డేవిడ్ రాజు మర్యాదపూర్వకంగా కలిశారు అనంతరం కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ మూడు దశాబ్దాల మాదిగ దండోరా ఉద్యమ ఫలితంగా ఏబిసిడి వర్గీకరణ సాధించామని తెలంగాణలో ఏ బి సి వర్గీకరణ చట్టబద్ధత చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు మాదిగ జాతి ఉపకులాల జాతులు తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి మొదటినుండి అండగా ఉన్నారని మాదిగల అంటే కాంగ్రెస్ పార్టీకి ఇందిరా గాంధీకి అమితమైన అభిమానమని అన్నారు ఏ బి సి వర్గీకరణ అమలు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు జూన్ మొదటి వారంలో జరిగే మాదిగ ఉపకులాల విజయోత్సవ సభలను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షులు శ్రీను మాదిగ పాల్గొన్నారు.

# రెబ్బవరం ఉపాధ్యాయులను అభినందించిన:- జిల్లా కలెక్టర్ ముజమ్మి ల్ ఖాన్



**వైరాసూర్యమేజర్ న్యూస్ :** మిత్ర పౌండేషన్ మరియు ఎన్ ఆర్ ఐ ఫౌండేషన్ ఆద్వర్యం లో 10 తరగతి విద్యార్థులకు ప్రతిభా పురస్కారాల కార్యక్రమం లో జిల్లా స్థాయిలో నాలుగో స్థానం సాధించిన వైరా మండలం రెబ్బవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని తిరుమలదాసు మాధురి కి జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పురస్కారం అందజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన ఈ కార్యక్రమం లో మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, (రెబ్బవరం ప్రధానోపాధ్యాయులు) ఉపాద్యాయులు దొడ్డా వరప్రసాద్,కిరణ్ కుమార్, నరసింహరావు, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు. మొదటి ఐదు స్థానాల్లో నిలచిన విద్యార్థులను విమాన ప్రయాణం ద్వారా ఢిల్లీ తదితర ప్రదేశాలను మూడు రోజుల పాటు చూపనున్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ








**ఖమ్మం, సూర్యమేజర్ న్యూస్ :** బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో రూ.19.16 లక్షల విలువైన 73 సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు తీవ్రంగా నిరాశకు గురవుతున్నారు, ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని విస్మరించారని ఆరోపించారు. లిసీఎంఆర్ఎఫ్ పై అనేక పరిమితులు విధించి, సహాయాన్ని ప్రజలకు అందకుండా చేసిన కాంగ్రెస్ పాలన ఇప్పుడు బహిరంగంగా తెలుస్తోంది. లిలిబీఆర్ఎస్ ప్రభుత్వంలి మాత్రం, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా పనిచేసింది మరియు రానున్న రోజుల్లో కూడా పనిచేస్తుంది అని ఎమ్మెల్సీ వివరించారు. కాంగ్రెస్ పార్టీ పాలనలోలి వైద్య సేవలు ఖరీదైనవిగా మారడంతో, సామాన్య ప్రజలు చికిత్స పొందలేక తీవ్ర కష్టాలు అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరించిలి, ప్రజలను తీవ్ర సమస్యలకు గురిచేయడం తప్ప, అభివృద్ధికి దారి తీసే చర్యలు ఏవీ చేపట్టలేదని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. ప్రభుత్వ సహాయం ప్రజలకు చేరాలంటే, సమర్థవంతమైన నాయకత్వం అవసరమని, లిలిఇది కాంగ్రెస్ పార్టీ లో కనిపించలేదనిలి ఎమ్మెల్సీ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలి మాత్రం ప్రజల అవసరాలను గుర్తించి లిఎన్నో సంక్షేమ పథకాల ద్వారాలి వారికి అండగా నిలిచింది అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం మైనార్టీ నాయకులు షేక్ తాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకటరావు, వాచేపల్లి లక్ష్మారెడ్డి, భాషబోయిన వీరన్న, కారుమూరి వెంకటేశ్వరరావు, రావూరి శ్రీనివాసరావు, సత్తుపల్లి మాజీ మున్సిపల్ చైర్మన్ మహేష్, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, నాయకులు పోట్ల శ్రీనివాసరావు, ధనాల శ్రీకాంత్, పోట్ల ప్రసాద్, ప్రదీప్, మహమ్మద్ రఫీ, ధర్మ, ఇటికల శ్రీను, తాతా ప్రసాద్, అశోక్, లింగనబోయిన సతీష్, పేరం వెంకటేశ్వర్లు, చామకూరి రాజు, ఇతర ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు, మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఆకర్షణీయంగా 'మే'పుష్పం



**కల్లూరు మే 17 (సూర్య న్యూస్) :** ఏడాదంతా కనిపించకుండా ఏప్రిల్ నెల చివరలో చిన్న మొక్కగా ఎదిగి మే నెలలో మాత్రమే పుష్పించే అరుదైన పుష్పం మున్సిపాలిటీ పరిధిలోని బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షులు సిహెచ్ కిరణ్ గృహంలో పుష్పించడం జరిగింది. అందంగా, ఆకర్షణీయంగా ఉన్న 'మే' పుష్పం ప్రకృతి ప్రేమికులను, చూపురలను విశేషంగా ఆకట్టుకుంటూ ప్రత్యేకతను సంతరించుకుంది.

## పట్టాభిని కలిసిన యర్రబోయినపల్లి యూత్



**కల్లూరు మే 17 (సూర్య న్యూస్):** బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు, లింగాల గ్రామవాసి,ప్రముఖ వ్యాపార వేత్త దేవరపల్లి పట్టాభిరామ్ ఇటీవల హైదరాబాద్ దగ్గర రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం స్వగృహమైన మండల పరిధిలోని లింగాల గ్రామానికి వచ్చిన సందర్భంగా యర్రబోయినపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ యువకులు పరామర్శించడం జరిగింది. రోడ్డు ప్రమాదం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. డి పి ఆర్ ట్రస్టు ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అద్భుతమని అన్నారు. పార్టీ కార్యకలాపాలకు, ట్రస్టు సేవలకు మద్దతుగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగట్ల పంతులు, నల్లగట్ల కృష్ణయ్య, మల్కాపురం వెంకటేశ్వరరావు, నల్లగట్ల రేడాన్, మునగ వెంకటేశ్వరరావు, కొంగల నాగేశ్వరరావు, సింగిశాల వెంకటి, నల్లగట్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మర్ మెగా డాన్స్ క్యాంప్




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ మే 1 7 :** లింగాల గ్రామానికి చెందిన డీ పీ ఆర్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు దేవరపల్లి పట్టాభిరామ్ సహాయ సహకారంతో సమ్మర్ మెగా డాన్స్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటలకు కల్లూరు మహిళా సబ్ఇన్స్పెక్టర్ఆఫ్ పోలీస్ డి హరిత చేతుల మీదుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని వారు తెలిపారు అందులో భాగంగా మండల ప్రజలు ఇట్టి సదా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## మామిడి తోటలో మృతి చెందిన వృద్ధుడు

### వడదెబ్బగా భావిస్తున్న స్థానికులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలం కొత్త కారాయి గూడెం గ్రామంలో విషాదం నెలకొంది. వడ దెబ్బకు గురై వృద్ధుడు ఉల్లాస వెంకటేశ్వరావు(60) మృతి చెందినట్లు స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పెనుబల్లి మండలం కొత్త కరాయ గూడెం గ్రామానికి చెందిన మృతుడు వెంకటేశ్వరరావు గత మూడు నెలలుగా మామిడి తోటలో కాపలా దారునిగా ఉంటున్నాడు. రోజు లాగే శనివారం ఉదయం తోట కాపలాకాని వెళ్లి విపరీతమైన ఎండ, ఉక్కపోత తాళ్లలేక తోటలోనే పడిపోయాడు. సాయంకాలం తోటలోకి స్థానికులు వెళ్లగా పడిపోయివున్న వెంకటేశ్వరరావుని గమనించి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు పరిశీలించగా అప్పటికే మృతి చెందాడని తెలిపారు. వడదెబ్బకు గురై మృతి చెందినట్లుగా కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు.

## పోలీసులకు భయపడి ఓ యువకుడు ఆత్మహత్యాయత్నం



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :** పోలీసులకు భయపడి ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు .ఎస్సై జగదీష్ తెలిపిన సమాచారం ప్రకారం మండలంలోని ఎర్రగడ్డ గ్రామానికి చెందిన నల్లమల్ల నిరన్ కుమార్ అనే వ్యక్తి ఇంట్లో ఈనెల మూడవ తారీఖున గుర్తుతెలియని వ్యక్తులు చొరబడి బంగారు ఆభరణాలు చోరీ చేశారు ఈ క్రమంలో బాధితులు పోలీసులు ఆశ్రయించి ఫిర్యాదు చేశారు ఈ మేరకు అదే గ్రామానికి చెందిన కొందరు అనుమానితులైన వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారిలో దారమళ్ళ సందీప్ అనే వ్యక్తి చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడు ఈ మేరకు తన వద్ద బంగారు దిద్దులు ఉన్నాయని వాటిని పోలీసులు అప్పగించాడు కాగా మరో ఆభరణమైన నెక్లెస్ మరో వ్యక్తికి ఇచ్చినట్లుగా పోలీసులు తెలిపారు దీంతో అతని కూడా అదుపులోకి తీసుకొని విచారించగా,అతను తనకు ఏమి సంబంధం లేదని తెలిపాడు దీంతో మల్ల పోలీసులు సందీప్ ని విచారణ జరిపించాడు ఈ క్రమంలో తనకు ఏమీ తెలియదని వపోయాడు. దీంతో సందీప్ ని పిలిచినప్పుడల్లా పోలీస్ స్టేషన్ కి రావాలని తెలిపి పంపించారు. ఈ క్రమంలో భయాందోళనకు గురైన సందీప్ పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న పురుగుల మందు షాపుకు వెళ్లి పురుగుమందు డబ్బా తీసుకొని అక్కడే తాగి పడిపోయాడు ఈ విషయం తెలుసుకున్న సందీప్ తండ్రి తిరపయ్య పోలీసులకు విషయాన్ని తెలిపారు. దీంతో సందీప్ ని హుటా హుటిన ఖమ్మంలోనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు ఎస్సై జగదీష్ తన సిబ్బందితో ఆస్పత్రికి వెళ్లి సందీప్ ని పరామర్శించి వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు

## ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలాగా వీధి వ్యాపారుల ప్రాంగణం తీర్చిదిద్దాలి... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









### కొనుగోలుదారుల రద్దీ దృష్టా మరిన్ని వసతులు ఏర్పాటు

### నిర్ణీత గడువులోగా వీధి వ్యాపారుల ప్రాంగణం అభివృద్ధి పనులు పూర్తి చేయాలి.

### ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మార్కెట్ ను పరిశు భ్రంగా ఉంచుకోవాలి

### పాతబస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మే -17:**మౌళిక వసతుల కల్పనలో రాజీపడకుండా ప్రజలకు ఆసౌకర్యం కలగకుండా వీధి వ్యాపారుల ప్రాంగణం అనువుగా ఉండే విధంగా అభివృద్ధి పనులు చేపట్టామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఉన్న వీధి వ్యాపారుల ప్రాంగణం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కూరగాయలు అమ్మే షెడ్ లు, స్టాల్స్, చూస్తూ ప్రాంగణం మొత్తం కలియతిరుగుతూ వ్యాపారులతో ముచ్చటించారు. మార్చి 12న కలెక్టర్, వీధి వ్యాపారాల ప్రాంగణం ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా కూరగాయల వ్యాపారులు తమకు సరిపడా షెడ్లు లేవని, కొంతమంది వ్యాపారులు పట్టాలు కట్టి వ్యాపారం చేసుకుంటున్నామని , లైటింగ్ విద్యుత్ స్విచ్ బోర్డు ఏర్పాటు చేయాలని, వర్షాలు పడితే ప్రాంగణం బురదతో నీళ్లు నిలిచిపోతాయని, వ్యాపారులకు రెండు టాయిలెట్ కావాలని సమస్యలను కలెక్టర్ దృష్టి తీసుకువచ్చారు. క్షుణ్ణంగా సమస్యలు తెలుసుకున్న కలెక్టర్ తక్షణమే స్పందించి, సమస్యలకు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చి యుద్ధప్రతిపాదన పనులు మొదలు పెట్టారు. వీధి వ్యాపార ప్రాంగణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు మార్కెట్ మధ్య వరుసలో ఏర్పాటు చేస్తున్న రెండు షెడ్ లు, వర్షం నీరు పోయే విధానం, టాయిలెట్ నిర్మాణ పనులను మున్సిపల్ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నిర్ణీత గడువులోగా చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని నాణ్యత ప్రమాణాల ప్రకారం నిర్మాణాలు చేపట్టాలని, అభివృద్ధి లో ఎక్కడ రాజీ పడకుండా ప్లాన్ ప్రకారం పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. మార్కెట్ వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యవంతంగా ఉండేలా కావాలసిన అభివృద్ధి పనులు చేపట్టామని, వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు. మనం ఆరోగ్యంగా ఉండాలంటే చెత్త, కూరగాయల వ్యర్ధాలు ఉండకుండా జాగ్రత్తలు, నియమాలు తీసుకొని మార్కెట్ శుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారుల ప్రాగణంలో దుర్వాసన రాకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి అంశాన్ని యంత్రాంగం మాత్రమే చేయాలని ఆశించకుండా ప్రజలు కూడా బాధ్యతాయుతంగా ఉండాలని అన్నారు. ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కల్గించకుండా వారికి నమ్మకం పెంచేలాగా మర్యాదతో వ్యాపారం చేయాలని వ్యాపారులకు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ ఇఇ కృష్ణలాల్, సంబందిత అధికారులు తదితరులు ఉన్నారు.

## లైసెన్సుడ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహణ ... జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, మే -17:** లైసెన్సుడ్ సర్వేయర్లకు 50 రోజుల పాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ప్రకారం 5 వేల మంది లైసెన్సుడ్ సర్వేయర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, జిల్లా హెడ్ క్వార్టర్ లలో 50 రోజుల పాటు శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఎంపికైన ప్రైవేట్ లైసెన్సుడ్ సర్వేయర్లకు మే 26 నుంచి జూలై 26వరకు 50 రోజుల పాటు ఇల్లందు క్రాస్ రోడ్డు నందు గల ట్రైనింగ్ అండ్ టెక్నాలజీ డెవలప్మెంట్ సెంటర్ నందు శిక్షణ అందించడం జరుగుతుందని, దీనికి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

